అపార్ నమోదు వల్ల పలు ప్రయోజనాలు

ప్రజాశక్తి-రావులపాలెం

ప్రతి విద్యార్థికి అపార్ ఐడి క్రియేట్ చేయాలని దీని వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి బివి.సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం మండలంలోని పొడగట్లపల్లి జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల, ఈతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెదిరేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అపార్ ఆటోమేటెడ్ పర్మినెంట్ ఎకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ విద్యార్థి అపార్ ఐడి జనరేషన్‌ను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని చదువుతున్న ప్రతి విద్యార్థికీ అపార్ ఐడి క్రియేట్ చేయాలని, అపార్ వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. సెల్ఫ్ అసెస్‌మెంట్ పరీక్షలు ముగిసిన వెంటనే విద్యార్థులకు మార్కులు త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, విద్యార్థి కిట్ ద్వారా అందించిన వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ పద్మవ్యూహంతో పాట్లు..

- పట్టి పీడిస్తున్న ట్రాఫిక్ సమస్య
- మూడు వంతెనలు నిర్మిస్తేనే పరిష్కారం
- తొలగించినా యథావిధిగా ఆక్రమణలు
- ఇబ్బంది పడుతున్న పట్టణవాసులు

ప్రజాశక్తి-అమలాపురం

నూతనంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడి రెండేళ్లు పూర్తవుతోంది. అయినా ఇంకా జిల్లాకు బాలారిష్టాలు తప్పడం లేదు. జిల్లాలో నేటికీ పలు సమస్యలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. వీటిలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య అమలాపురం పట్టణంలో జఠిలంగా మారింది. అమలాపురం జిల్లా కేంద్రంగా మారినా కూడా ట్రాఫిక్ సమస్య పట్టణాన్ని పట్టి పీడిస్తోంది. అమలాపురంలో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయ్యింది. ప్రధానంగా ఇరుకు రహదారులు నిబంధనలు పాటించని వాహన చోదకులు సరైన పార్కింగ్ ప్రదేశాలు లేకపోవడం రహదారిపైనే పార్కింగ్ చేయడం మరోవైపు రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణలు ప్రధాన కారణంగా ఉన్నాయి. వీటికి తోడు అమలాపురం పట్టణం స్థానిక హైస్కూల్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటైన షాపింగ్ మాల్స్‌తో ట్రాఫిక్ సమస్య మరింత ఇబ్బందిగా మారింది. దీంతో సాధారణ ప్రజలు ఏదైనా పనితో రోడ్డుపై అడుగు పెట్టాలంటే హడలెత్తిపోతున్నారు. ఏ ప్రధాన కూడలికి వెళ్లినా ఈ ట్రాఫిక్ వలయంలో చిక్కుకుని ఉక్కిరిబిక్కిరి అవ్వాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా అమలాపురం పట్టణంలో సుబ్బారాయుడు చెరువు నుంచి హైస్కూల్ సెంటర్, శ్రీరాంపురం, ముస్లిం వీధి, ముమ్మిడివరం గేట్, నల్ల వంతెన, ఎర్ర వంతెన, కె.అగ్రహారం, గడియార స్తంభం సెంటర్, ఆర్‌టిసి బస్టాండ్, ఈదరపల్లి వంతెన వంటి ప్రధాన రహదారుల్లో నిత్యం వాహనాలు నిలిచి ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారవుతోంది. నగరంలో ప్రధాన కూడళ్లలో సిగ్నల్ లైట్లు వ్యవస్థ ఏర్పాటు చేశారు కానీ సాంకేతిక కారణాలతో ఇంకా ప్రారంభించలేదు. ప్రస్తుతానికి పోలీసు సిబ్బందితోనే ప్రధాన కూడల్లో ట్రాఫిక్‌లో నియంత్రిస్తున్నారు. ప్రస్తుతం అమలాపురం పట్టణం జిల్లా కేంద్రం అయింది కనుక ప్రధాన కూడళ్లలో సిగ్నల్ లైట్లను పునరుద్ధరించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వంతెనల నిర్మాణం గాలికి

ఈదరపల్లి, నల్ల వంతెన, ఎర్రవంతన ప్రాంతాల్లో ఇప్పుడున్న వంతెనలు కాకుండా అదనంగా మరో మూడు వంతెనలు నిర్మిస్తే ఈ ట్రాఫిక్ సమస్య చాలా వరకు పరిష్కారం అవుతుందని అధికారులకు తెలుసు. కానీ ఆ విధంగా చర్యలు చేపట్టడం లేదు. గత ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి మంత్రి విశ్వరూప్ ఈ 3 వంతెనలు పూర్తి చేస్తామని అందుకు తగ్గ నిధులు కేటాయింపు కూడా కేటాయించామని ఇచ్చిన హామీ అమలు జరగలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ప్రస్తుతం ఎంఎల్ఎ ఆనందరావు 3 వంతెనలు నిర్మాణానికి చొరవ చూపాలని నియోజక వర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

యథావిధిగా ఆక్రమణలు

మున్సిపాలిటీ వారు గతంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి రోడ్డు వెడల్పు చేసే పని ప్రారంభించినా మరలా ఆక్రమణదారులు యథావిధిగా రోడ్డుకు ఇరువైపులా ఉన్నా ఖాళీ స్థలంలో ఆక్రమణలు మొదలుపెట్టేశారు. ప్రధానంగా అమలాపురం పట్టణంలోకి ప్రవేశించడానికి ఈదరపల్లి వంతెన వద్ద నిత్యం ట్రాఫిక్ రద్దీతో వాహనాలు ఎక్కడకక్కడ గంటల తరబడి నిలిచిపోతున్నాయి. సాయంత్రం వేళలో పట్టణంలో ఉన్న కళాశాలలు, పాఠశాలలకు చెందిన బస్సులు అన్నీ ఒకే సమయంలో అన్నిరోడ్లపైకి రావడంతో సాయంత్రం వేళ ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువగా ఉంటోంది. సరుకు తరలించే భారీ వాహనాలు అమలాపురం పట్టణంలోకి అనుమతి లేకున్నా ట్రాఫిక్ సిబ్బంది చేతివాటంతో అక్కడక్కడా పట్టణంలోనికి ప్రవేశించిన లారీలు ట్రాఫిక్ సమస్యకు మరో కారణం అవుతున్నాయి. అమలాపురం పట్టణంలో రోడ్లు పూర్తిగా వెడల్పు చేయాలని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రధాన కూడల్లలోలో సిగ్నల్ లైట్లు వ్యవస్థ మెరుగుపరచాలని వన్ వే నిబంధనలు అమలు చేస్తే కొంత ట్రాఫిక్ సమస్య తగ్గవచ్చు అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆశాల ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఆశ వర్కర్లు

ఆశా వర్కర్స్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం ఆశా వర్కర్స్ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎస్తేరు రాణి అధ్యక్షత చేపట్టిన ఈ ధర్నాలో వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.కృష్ణవేణి, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మలకా సుభాషిణి, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దుర్గాప్రసాద్, నూకల బలరామ్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరావు, సిఐటియు ఉపాధ్యక్షులు భాస్కర్ రావు, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షులు బండి వెంకటలక్ష్మి ప్రసంగించారు. ఏ జిల్లాలో లేని విధంగా ఆశాలను ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పిహెచ్‌సిలోనే ఉండాలని నిబంధనను డిఎం అండ్ హెచ్ఓ పెట్టడంతో వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఈ సర్క్యులర్‌ను నిలిపివేయాలని ఆశాలు కోరారు. దీనిపై అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ ధర్నా దగ్గరకు వచ్చి సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన వర్కర్లు కలెక్టరేట్లోకి దూసుకు వెళ్లారు. దీంతో పోలీసులు, సిఐటియు నాయకులకు, ఆశా వర్కర్స్ మధ్య తోపులాట జరిగింది. దీంతో ఎడిఎంహెచ్ఓ వచ్చి డిఎం హెచ్ఓతో ఫోన్‌లో మాట్లాడి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ సర్క్యులర్‌ను వెనక్కి తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నాను ఉపసంహరించుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉమాదేవి, సీత, మంగాదేవి, వెంకటలక్ష్మి, పద్మ, బేబీ, ఇందిర, పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

భవానీ కేసును పునర్విచారణ చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

ఎస్‌పి ఆఫీసు వద్ద ధర్నా నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నేతలు

వైసిపి నేత వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి రొడ్డా భవాని కేసును పునర్విచారణ చేయాలని సోమవారం పలువురు ప్రజా సంఘాల నాయకులు సోమవారం ఎస్‌పి కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఎస్‌పి బి.కృష్ణారావును కలిసి భవాని భర్త వెంకటేశ్వర రావుతో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశ్శారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2022లో అప్పటి మంత్రి పినిపే విశ్వరూప్ ప్రధాన అనుచరుడు, ఉప్పలగుప్తం ఎంపిపి భర్త దంగేటి రాంబాబు భవానీని కులం పేరుతో దూషిస్తూ వేధించాడని, ఆ వేధింపులు తాళలేక భవానీ ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. కేసులో దంగేటి రాంబాబు పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చినప్పటికీ విశ్వరూప్ పోలీస్‌లపై ఒత్తిడి తీసుకువచ్చి రాంబాబును కేసు నుండి తప్పించారని, రాజకీయ ఒత్తిళ్లతో నీరుగార్చిన భవానీ కేసును పునర్విచారణ చేసి దోషులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారరు. ఈ కార్యక్రమంలో విసికె పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ, పౌరహక్కుల సంఘం జిల్లా నాయకులు అమలదాసు బాబూరావు, రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా నాగయ్య, కుమ్మరి రమణ, పెయ్యల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ పేరుతో డిఎస్‌సి వాయిదా దారుణం

ప్రజాశక్తి-అమలాపురం

ఎస్‌సి వర్గీకరణ పేరుతో డిఎస్‌సి నోటిఫికేషన్‌ను జాప్యం చేయడం తగదని కలెక్టరేట్ వద్ద సోమవారం మాల మహానాడు ఆధ్వర్యంలో నిరుద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు నాయకులు బిఇడి అసోసియేషన్ నాయకులు మాట్లాడారు. వెంటనే డిఎస్‌సి నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పండు అశోక్ కుమార్, జంగా బాబూరావు, పెయ్యల పరశురాముడు, జల్లి శ్రీనివాస్, పెయ్యల చిట్టిబాబు, నాతి శ్రీనివాసరావు, గెల్లా వెంకటేష్, గెద్దాడ బుద్ధరాజు, గెల్లా వెంకటేష్, కుంచే బాబులు, పోతూముడి రవికుమార్, గూటం సాయి, నక్కా సంపత్, ఉబ్బన శ్రీనివాస్, సాపే రమేష్, బొంతు మణి రాజు, కలిగితి పల్లంరాజు, రోషిణి, కరుణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న అభ్యర్థులు

సత్తిబాబును అభినందిస్తున్న నల్లబాబు

కుడుపూడి సత్తిబాబుకు అభినందన

ప్రజాశక్తి - ఆలమూరు

శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన కుడిపూడి సత్తిబాబును ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, సీనియర్ టిడిపి నేత ఈదల సత్యనారాయణ చౌదరి అభినందించారు. సోమవారం సత్తిబాబును రాజమహేంద్రవరంలోని ఆయన నివాసంలో నల్లబాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

14న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-ముమ్మడివరం

కక్షిదారులు రాజీ పడదగు కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రహంతుల్లా సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌పై విస్తృత ప్రచారం చేసి రాజీ పడదగు కేసులైన సివిల్, క్రిమినల్, ఎంసి, డివిసి, ఎన్ఐ యాక్ట్, ల్యాండ్ కేసులు (సివిల్) బిఎస్ఎన్ఎల్ కేసులపై అడ్వకేట్స్, పోలీసులు కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు.

కార్టూ'నిజం'



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

ఆదేశాల అమల్లో అలసత్వంపై చర్యలు

ప్రజాశక్తి - అల్లవరం

ప్రభుత్వ ఆదేశాల అమల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎంపిడిఒ బి.కృష్ణ మోహన్ సిబ్బందిని హెచ్చరించారు. సోమవారం పంచాయతీ కార్యదర్శులతో అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు కలెక్టర్ ఆదేశాల మేరకు బ్యాంకు ఖాతాలు లేని వారికి పోస్ట్ ఆఫీసులో ఖాతా తెరిపించి, ఇప్పటికే బ్యాంకు ఖాతాలు ఉన్నవారికి బ్యాంకుకు పంపి జాతీయ చెల్లింపుల కార్పొరేషన్‌కు లింక్ చేయించాలని సూచించారు. పలుమార్లు చెప్పినా పురోగతి బాగా తక్కువుగా ఉన్నందున కార్యదర్శులు శ్రద్ధ వహించి వెల్ఫేర్ అసిస్టెంట్స్ ద్వారా ఈ పని త్వరగా పూర్తి చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కార్యదర్శులు రాజ్ మోహన్, దుర్గా శ్రీను, శంకర్ ప్రసాద్, మృదుల, మళ్ళాయమ్మ పాల్గొన్నారు

కూళ్లలో సర్వేయర్ లేక ఇక్కట్లు

ప్రజాశక్తి-కె.గంగవరం

కె.గంగవరం మండలంలోని కూళ్ల పంచాయతీలో సర్వేయర్ లేకపోవడంతో ఇక్కట్లకు గురవుతున్నామని గ్రామ సర్పంచ్ చిల్లే నాగేశ్వరరావు తెలిపారు. గ్రామంలో రీ సర్వేతో వచ్చిన సమస్యలు పరిష్కారానికి సర్వే లేకపోవడంతో రైతులు, గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. అధికారులు వెంటనే స్పందించి కోళ్ల పంచాయితీకి సర్వేయర్లు నియమించాలని ఆయన కోరారు. ఇప్పటివరకు పని చేసిన సర్వేర్ శ్రీహరి బదిలీపై వెళ్లిపోవడంతో రెండు నెలలుగా గ్రామంలో సర్వేయర్ లేరని ఆయన వివరించారు.

శ్రీనివాస్‌కు అవార్డు

ప్రజాశక్తి-సఖినేటిపల్లి

శ్రీకాళహస్తిలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో సఖినేటిపల్లి మండలానికి చెందిన ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు నల్లి శ్రీనివాస్ శివ నంది అవార్డు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు ప్రశంసా పత్రం అందించి సన్మానించారు. ఈ పోటీల్లో భారతదేశ సాంస్కృతికల్లో భాగంగా నత్య సంబరాలు నిర్వహించారు. అవార్డు అందుకున్న శ్రీనివాస్‌ను పలు మండలాల ఫోటోగ్రాఫర్లు అభినందించారు.

ఆకతాయిలకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఆకతాయి యువకులు విద్యార్థినులు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ ఎం.మోహన్ కుమార్ హెచ్చరించారు. ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలా సాగర్ ఆధ్వర్యాన సోమవారం హైస్కూల్ సెంటర్‌లో పాఠశాల ముగిసే సమయంలో ఇంటికి తిరిగి వెళ్తున్న విద్యార్థినుల పట్ల వెకిలి చేష్టలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇకపై ఆకతాయి చేష్టలకు పాల్పడినా, మాటలతో, చేతలతో, చూపులతో వేధించినా పోక్సో కేసు నమోదు చేసి చట్ట ప్రకారం శిక్షిస్తామని హెచ్చరించారు.

ప్రజల నుంచి 220 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజా ఫిర్యాదులు నమోదు, పరిష్కారం ద్వారా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఆర్ఓ వి.మధనమోహనరావు, డిఆర్‌డిఎ పీడ డాక్టర్ వి.శివశంకర్ ప్రసాద్, ఐసిడిఎస్ పీడీ ఎం.ఝాన్సీ రాణితో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సావధానంగా విని, తగు పరిష్కార మార్గాలు చూపాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, సార్వత్రిక ఫిర్యాదుల పరిష్కార హెల్ప్‌లైన్, పౌరుల సమస్యను నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి తెలియజేస్తోందన్నారు. ప్రజా పరిపాలనలో ప్రజా గ్రీవెన్స్ చాలా కీలక పాత్ర పోషిస్తోందని ఆ దిశగా అధికారులు ప్రత్యేక పోకస్ పెట్టాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిశితంగా పరిశీలించి సమస్యపై స్పష్టత కలిగినప్పుడు ఆర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించగలుగుతారన్నారు. అర్జీలను నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలని పారదర్శకత, నిబంధనలను పాటిస్తూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి స్పష్టతతో కూడిన పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, సిపిఒ వెంకటేశ్వర్లు డిసిహెచ్ఎస్ కార్తీక్, వ్యవసాయ అధికారి బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మహేష్ కుమార్

విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంచుకోవాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం, కపిలేశ్వరపురం, రామచంద్రపురం

విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని డ్రాయింగ్ టీచర్ సిహెచ్.సత్యనారాయణ అన్నారు. గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా ఆత్రేయపురం శాఖ గ్రంథాలయంలో సీనియర్స్, జూనియర్స్ విభాగంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. జూనియర్ విద్యార్థులు దేశ నాయకులు చిత్రాలు సీనియర్ విద్యార్థులు ప్రకతి పర్యావరణ గురించి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బుధవారం వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ నిర్వాహకుడు తమ్మ నమశివాయ తెలియజేశారు.

కపిలేశ్వరపురం శాఖా గ్రంథాలయంలో లేబ్రేరియన్ డి.శివకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, వకత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీ పరీక్షకు 50 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రామచంద్రపురం పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. సమారు 75 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విజేతలకు పట్టణ ప్రముఖులు చందమామ వాసు బహుమతులు ప్రధానం చేయనున్నారని గ్రంథాలయ పాలకులు దడాల వెంకటరమణ తెలిపారు. లైబ్రేరియన్ వెంకటరమణ, అసిస్టెంట్ లైబ్రేరియన్ వనజాక్షి పాల్గొన్నారు.

వసతి గృహాల్లో సమస్యలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

ఎస్‌సి, బిసి సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, చైల్డ్ కేర్ సెంటర్లలో సదుపాయాలు, సమస్యలను గుర్తించి వారం రోజుల్లో నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులు, ఇంజనీర్లను ఆదేశించారు. సోమవారం ఆయన స్థానిక గోదావరి భవన్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 84 ఎస్‌సి, బిసి సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, చైల్డ్ కేర్ సెంటర్లలో మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం తదితర సమస్యలను గుర్తించడానికి ఒక్కొక్క వసతి గృహానికి ఒక ప్రత్యేక అధికారితోపాటు ఇంజినీర్‌ను నియమించామన్నారు. సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, చిల్డ్రన్ కేర్ సెంటర్లలో సమస్యలను గుర్తించి నివేదికలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లావ్యాప్తంగా 23 ప్రిమెట్రిక్ సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, 10 పోస్ట్‌మెట్రాక్ సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, 8 రెసిడెన్షియల్ స్కూల్స్, 22 బిసి వెల్ఫేర్ హాస్టల్స్, 21 చిల్డ్రన్ కేర్ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. 500 మంది విద్యార్థినీ విద్యార్థులు దాటిన వాటికి కార్యనిర్వాహక ఇంజనీర్ స్థాయి అధికారి, ప్రత్యేక అధికారితో కలిసి చెక్ లిస్ట్ ప్రకారం తనిఖీ చేయాలని సూచించారు. ప్రతి విదాయ సంస్థలో ప్రత్యేకాధికారి, ఇంజనీరు స్వయంగా వెళ్లి మరమ్మతులు, మెనూ అమలు, రన్నింగ్ వాటర్, మరుగుదొడ్లు, కిచెన్ సమస్యలను చెక్ లిస్ట్ ప్రకారం గుర్తించాలన్నారు. ఈ నెల 23 నాటికి నివేదికలు సమర్పించాలన్నారు. జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల పనితీరు మెరుగుపడేలా సంక్షేమ శాఖల అధికా రులు అంకితభావంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వి.మదన్ మోహన్‌రావు పాల్గొన్నారు.



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

నగదు, పతకాలు అందజేస్తున్న నిర్వాహకులు నవీన్

విద్యార్థులకు నగదు, పతకాల అందజేత

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురుకు చెందిన మల్లిక మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మామిడికుదురు హైస్కూల్లో సోమవారం 16 మంది మెరిట్ విద్యార్థులకు నగదుతో పాటు బంగారు పతకాలను అందజేశారు. మండల పరిధిలో 12 హైస్కూల్స్‌తో పాటు పి.గన్నవరం, అంబాజీపేట పరిధిలో ఇద్దరు, మొత్తం 15 మంది పదో తరగతి టాపర్స్, మామిడి కుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల బైపిసి టాపర్ మొత్తం 16 మందికి నగదుతో పాటు బంగారు పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సిహెచ్.నిరంజని, విశ్రాంత హెచ్ఎం మైలవరపు రవీంద్రనాథ్, పితాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి చైల్డ్ ఆధార్ క్యాంప్‌లు

ప్రజాశక్తి - అల్లవరం, కపిలేశ్వరపురం

ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో 21 గ్రామాల్లో ఈ నెల 19 నుండి 22 వరకు, 26 నుండి 29 వరకు ఆరేళ్ల పిల్లలకు చైల్డ్ ఆధార్ గుర్తింపు కార్డుల కోసం ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. ఈ క్యాంపులలో ఆ గ్రామాల్లోని 0–6 వయస్సు పిల్లలకు చైల్డ్ ఆధార్ కోసం వివరాలు నమోదు చేస్తారు. పిల్లల బర్త్ సర్టిఫికేట్ వంటి ఆధారాలతో ఈ క్యాంపులకు హాజరై చైల్డ్ ఆధార్ నమోదు చేయించుకోవాలని, ఐసిడిఎస్ శాఖ ఈ నమోదు ప్రక్రియలో సహకరిస్తారని ఎంపిడిఓ తెలిపారు. కపిలేశ్వరపురం మండలంలో మంగళవారం నుంచి ఈ నెల 29 వరకు ఆధార్ ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ పి.రత్నకుమారి తెలిపారు. ఈ శిబిరంలో కొత్త ఆధార్ నమోదులు, మాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, డెమోగ్రాఫిక్ నవీకరణలు ఈ ఆధార్ చేస్తారన్నారు.

పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా బండారు

ప్రజాశక్తి-అమలాపురం

సీనియర్ అధ్యాపకులు బండారు రామమోహన్‌రావును గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి అభ్యర్థిగా ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం, వివిధ ప్రజాసంఘాల నేతల ప్రకటించారు. స్థానిక కోకాస్ వేదిక మందిరంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. విద్యారంగానికి చెందని వ్యాపారులు, రాజకీయ నిరుద్యోగులను పలు పార్టీలు అభ్యర్థులు ప్రకటించడాన్ని వారు తప్పు పట్టారు. ఈ సమావేశంలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యం, అధ్యాపకుల సంఘం నేతలు, ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం, ఉపాధ్యాయ సంఘం నేతలు, కార్మిక సంఘం నేతలు, పభుత్వ ఉద్యోగులు, మాలమహానాడు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కోరుమిల్లిలో భారీ అన్నదానం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని కోరుమిల్లిలో సత్తెమ్మ తల్లి ఆలయం వద్ద సోమవారం భారీ అన్నదానం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానంలో చినకోరుమిల్లి, మాచర, శ్రీరామపురం తదితర గ్రామాల నుంచి భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.

కోరుమిల్లిలో అన్నదానంలో పాల్గొన్న గ్రామస్తులు

నేరాలు ఘోరాలు

ఐదేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి యత్నం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఐదేళ్ల చిన్నారిపై 24 ఏళ్ల యువకుడు లైంగిక దాడికి యత్నించిన సంఘటన ఇది. దీనికి మండలంలోని ఒక గ్రామంలో ఐదేళ్ల బాలికను సోమవారం పక్కింటికి చెందిన 24 ఏళ్ల యువకుడు తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలికను గదిలోకి రప్పించి అసభ్యంగా ప్రవర్తించాడు. లైంగిక దాడికి ప్రయత్నించాడు. చిన్నారి కేకలు వేయడంతో చిన్నారి తల్లి పరుగున వెళ్లి జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. యువకునిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు అమలాపురం డిఎస్‌పి టిఎస్‌ఆర్‌కె ప్రసాద్ తెలిపారు.

కాలువలో బాలుడు గల్లంతు

ప్రజాశక్తి -దేవరపల్లి

ఆదివారం సెలవు దినం కావడంతో పోలవరం కుడికాలువలో ఏడుగురు విద్యార్థులు ఈతకు వెళ్లారు. వీరిలో పాముల గౌతం(13) అనే విద్యార్థి ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. విద్యార్థులంతా దేవరపల్లి ప్రభుత్వ పాఠశాలలోని ఏడో తరగతి చదువుతున్నారు. విద్యార్థి గల్లంతైన విషయం తల్లిదండ్రులకు, బంధువులకి తెలపకుండా మిగతా విద్యార్థులు గోప్యంగా ఉంచారు. గౌతమ్ ఆచూకీ తమకు తెలియదని సమాధానం ఇవ్వడంతో రాత్రంతా కుమారుని కోసం వారు గాలింపు చేపట్టారు. విషయం తెలుసుకొన్న పోలీసులు రంగంలోకి దిగారు. గజ ఈతగాళ్లతో కాలవలో గాలింపు చర్యలు చేపట్టారు.

సారా బట్టీపై దాడి : వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - గండేపల్లి

సారా బట్టీపై పోలీసులు దాడి చేసి ఒక వ్యక్తిని అరెస్టు చేసి, 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు.. మండలంలోని కె.గోపాలపురం గ్రామానికి చెందిన జి.అప్పన్న సారా తయారు చేస్తుండగా దాడి చేసి అరెస్టు చేశారు. అతని వద్ద 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. 200 మీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని, ఆ ముద్దాయిని సబ్ జైలుకు తరలించినట్లు ఆయన తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

ప్రజాశక్తి - జగ్గంపేట

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి 2 రోజుల జైలు శిక్షతోపాటు, రూ.10 వేలు చొప్పున పెద్దాపురం మెజిస్ట్రేట్ జరిమానా విధించారని సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. స్థానికంగా సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇద్దరిని కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి శిక్షతోపాటు, జరిమాన విధించారని వివరించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న ఆరుగురికి రూ.600 చొప్పున జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

2700 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని జె.తిమ్మాపురం, కాండ్రకోట గ్రామాల్లో సోమవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 2,700 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ కెవివిడి.అర్జునరావు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ ఎస్ఎస్ఎస్.ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

ప్రజాశక్తి - సీతానగరం

విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన ఘటన రఘుదేవపురంలో చోటు చేసుకుంది. ముగ్గళ్ళ గ్రామానికి చెందిన మిరప శ్రీను రఘుదేవపురం రవిచంద్ర కాలనీ వెనుక పంట పొలానికి సోమవారం నీటితడి పెడుతున్నాడు. ఈ సమయంలో విద్యుత్ తీగలు తగలడంతో విద్యుదాఘాతానికి గురై ఘటనా స్థలంలో మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సీతానగరం పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పాము కాటుతో బాలుడు మృతి

ప్రజాశక్తి-నల్లజర్ల

పాముకాటుకు గురై ఏడేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన నల్లజర్ల మండలం సింగరాజుపాలెం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నల్లజర్ల గ్రామానికి చెందిన బోయపాటి సాగర్, కవిత భార్యాభర్తలు. వారికి బోయపాటి ధనుష్(7) కుమారుడు ఉన్నాడు. ఆదివారం సింగరాజుపాలెంలో పెద్దమ్మ ఇంటికి వెళ్లాడు. అక్కడ ఆరుబయట బాణ సంచా కాలుస్తుండగా తాచుపాము ధనుష్ కాలిపై కాటు వేసింది. వెంటనే ధనుష్‌ను తాడేపల్లిగూడెం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మార్గం మధ్యలోనే మృతి చెందాడు.

సందిపూడిలో చెరువు గట్టుపై ఆక్రమణల తొలగింపు

చెరువుగట్టుపై ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని సందిపూడిలో ప్రధాన రహదారి చెంతన ఉన్న చెరువుగట్టు పరిసర ప్రాంతాల్లో ఆక్రమణలను పంచాయతీ రాజ్, పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ సమన్వయంతో సోమవారం తొలగించారు. ఎంపిడిఒ ఐ.రాజు, ఎస్ఐ ఎం.అశోక్ ఆధ్వర్యంలో తొలగింపులు పూర్తి చేశారు. గత కొంతకాలంగా చెరువుగట్టు పరిసర ప్రాంతాల్లో కొంతమంది పబ్లిక్ టాయిలెట్స్‌ను తొలగించి ఆ ప్రదేశాన్ని ఆక్రమించుకుని షెడ్లను నిర్మించుకున్నారు. ఇది గమనించిన పంచాయతీ అధికారులు స్పందించి ఆక్రమణలను ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ ఖాళీ చేయకపోవడంతో పోలీస్ బందోబస్తు, యంత్రాల సహకారంతో రెవెన్యూ సిబ్బంది మూడు షెడ్లను తొలగించారు. దీంతో ఆ ప్రాంతంలో కొంత సమయం ఉద్రిక్తతకు దారితీసింది.

కార్మికులకు సూచనలిస్తున్న లేబర్ అధికారి శర్మ

బాలలను పనిలో చేర్చుకోవడం నేరం

ప్రజాశక్తి - ఆలమూరు

18 ఏళ్ల లోపు బాలలను పనిలో చేర్చుకోవడం చట్టరీత్యా నేరమని రాజోలు సహాయ కార్మిక అధికారి కంభంపాటి భాస్కర్ రామాంజనేయ శర్మ అన్నారు. సోమవారం మండలంలోని జొన్నాడ, ఆలమూరులలో ఇటుక బట్టీలు, షాపుల్లో బాల కార్మిక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇటుక బట్టీల యజమానులకు 18 ఏళ్ల లోపు బాలలని పనిలో పెట్టుకోవద్దని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 18 ఏళ్ల లోపు పిల్లలు ఉంటే సమీప పాఠశాలల్లో చేర్చవలసిందిగా వారికి సూచించారు. షాపులు, హోటల్స్‌లో కూడా తనిఖీ చేసి బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దన్నారు. ఇందుకు భిన్నంగా ఉండే వారు బాల కార్మిక నిరోధక చట్టం 1986 ప్రకారం శిక్షార్హులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు, సిడిపిఒ శారద, అంగన్వాడీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

బాక్సింగ్ పోటీలకు 36 మంది ఎంపిక

ప్రజాశక్తి -మామిడికుదురు

ఈ నెల 19 నుండి 21 వరకు మచిలీపట్నంలో జరగబోయే రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ బాక్సింగ్ పోటీలకు 36 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని జిల్లా కార్యదర్శి లంక జార్జి సోమవారం తెలిపారు. మొగలికుదురు హైస్కూల్లో నిర్వహించిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సెలక్షన్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు. అండర్ -14 బాలుర విభాగంలో 13 మంది, అండర్-17 బాలికల విభాగంలో 23 మంది ఎంపికయ్యారన్నారు.

ఎజిపి ప్రసన్న దంపతులను సత్కరిస్తున్న నాయకులు

ఎజిపి విద్యా ప్రసన్నకు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఎజిపి)గా బాధ్యతలు స్వీకరించిన బూసి విద్యా ప్రసన్నను సోమవారం ఘనంగా సత్కరించారు. స్థానిక సంగీత లక్ష్మీకాంతం కళ్యాణ మండపంలో సర్పంచ్ సంగీత సుభాష్, ఎంపిటిసి పెదిరెడ్డి పట్టాభి, ఎఎంసి మాజీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని నిర్వహించారు. తమ గ్రామ ఆడపడుచు విద్యాప్రసన్నకు ఎజిపిగా పదవి దక్కడం ఆనందదాయకమన్నారు. ప్రసన్న దంపతులకు పూల కుండీలు అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ వంటిపల్లి సతీష్, ఉప సర్పంచ్ యనమదల రాణి శ్రీనివాస్, ఉండమట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రమణారావును కలిసిన జాన్

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ కుంచే రమణారావును సోమవారం మమత స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు కోరుకొండ జాన్ మర్యాదపూర్వకంగా కశారు. డిసెంబర్ 12న పి. గన్నవరం సాయి తేజ జూనియర్ కళాశాలలో మమత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో గద్దర్ జాతీయ సేవాపురస్కార అవార్డు కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు.

భీమేశ్వరుని దర్శించుకున్న కలెక్టర్

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రముఖ పుణ్యక్షేత్రం ద్రాక్షారామ భీమేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ సోమవారం దర్శించుకున్నారు. ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారి శివలింగాన్ని, మాణిక్యంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండతుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కార్తీక సోమవారం సందర్భంగా ఆలయం యాత్రికులతో కిటకిట లాడింది.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎపిఒ భీమారావు, హెచ్ఎం

హసన్‌బాదలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని హసన్‌బాద హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు ఎస్ఎస్ఎ ఎపిఒ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. విలువలతో కూడిన విద్య, బాలికా సంరక్షణ, సమాజం పట్ల తల్లిదండ్రుల పట్ల విద్యార్థులు అనుసరించవలసిన విధానాలను వివరించారు. ఎపిఒ కె.భీమారావు, ఒకేషనల్ కోర్సుల కో ఆర్డినేటర్ కె.రమేష్, పాఠశాల హెచ్ఎం పిఎస్‌బిఎస్‌కె.సుందరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

25 నుంచి 108 ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-అమలాపురం, ఆలమూరు

కలెక్టరేట్ వద్ద 108 ఉద్యోగుల నిరాహార దీక్ష

తమ సమస్యలు పరిష్కరించనికుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీ నుండి సమ్మె చేపడతామని 108 సిబ్బంది హెచ్చరించారు. 108 సిబ్బంది ఉద్యోగ భద్రత కోసం సమస్యల పరిష్కారం కోసం సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించామని తమకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 108 ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగిగా గుర్తించి ఉద్యోగ భద్రతను ప్రభుత్వ నియామకాల్లో 108 ఉద్యోగులకు వెయిటేజ్ మార్కులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆలమూరు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న 108 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకుంటే సమ్మె తప్పదని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఇ.భారతి, పైలట్ పి.రాజేష్ హెచ్చరించారు. 108 ఉద్యోగుల ప్రతినిధులు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.జె.ప్రకాష్‌బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు.

వాటర్ బాటిల్స్ పంపిణీ

ప్రజాశక్తి - ఆలమూరు

విద్యార్థులకు స్టీల్ బాటిళ్లు పంపిణీ చేస్తున్న ఎంఇఒ

మండలంలోని చింతలూరు మండల పరిషత్ ప్రాథమిక మెయిన్ పాఠశాలలో తిరుపతి ఎన్ఐటి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కెవి.రామారావు విద్యార్థులందరికీ స్టీల్ వాటర్ బాటిళ్లు సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ బాటిల్స్‌ను ఎంఇఒ బి.అప్పాజీ విద్యార్థులందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య కారకమైన ప్లాస్టిక్ బాటిల్స్ కంటే పర్యావరణ సహిత స్టీల్ వాటర్ బాటిల్ వాడడం ఆరోగ్యకరం అన్నారు. బాటిల్స్ అందించిన దాత డాక్టర్ కెవి.రామారావును ఆయన అభినందించారు. డాక్టర్‌ను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయుడు విఎన్‌వి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఉమెన్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సేవలు ఆదర్శం

ప్రజాశక్తి - ఆలమూరు

శిబిరం ప్రారంభంలో ఎజిపి ప్రసన్న, సర్పంచ్ సుభాష్ తదితరులు

ఉమెన్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సేవలు ఆదర్శనీయమని పలువురు నేతలు ప్రశంసించారు. పినపళ్లలో ట్రస్టు చైర్మన్ ఎజిపి విద్యా ప్రసన్న ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జనసేన నాయకులు సంగీత సుభాష్, సొసైటీ మాజీ చైర్మన్ వంటిపల్లి సతీష్ కుమార్, ఎఎంసి మాజీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు, ఉప సర్పంచ్ యనమదల రాణి శ్రీను, ఎంపిటిసి పెద్దిరెడ్డి పట్టాభిరామన్న శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజమండ్రి డెల్టా హాస్పిటల్, గౌతమి నేత్రాలయం, డయాబెటిక్, రమాదంతా వైద్యశాలల వైద్యులు పలు రకాల వైద్య పరీక్షలు చేశారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై పరీక్షలు చేయించుకున్నారు.

బండారులంకలో రక్షణ ఊచలు లేని వంతెన

వంతెనకు మరమ్మతులు చేపట్టరూ..

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

శిథిల వంతెనలతో ప్రయాణికులు హడలెత్తిపోతున్నారు. ఆయా వంతెనలపై ప్రయాణం అంటేనే భయపడిపోతున్నారు. అమలాపురం మండలం బండారులంక శ్మశానం వద్ద ఉన్న ఈ శిథిల వంతెన మీద ప్రయాణం ప్రమాదకరంగా ఉందని ప్రయాణికులు అంటున్నారు. రక్షణ కోసం నిర్మించిన ఇనుప ఊచలు తుప్పుపట్టి విరిగిపోయి ఉన్నాయి. ఈ వంతెన రెండు గ్రామాలను కలుపుతూ నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ వంతెనకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ అఖిల

ఆర్‌డిఒ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ అధికారి కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమానికి మూడు దరఖాస్తులు వచ్చినట్లు కార్యాలయం అధికారులు తెలిపారు ఆర్‌డిఒ దేవరపల్లి అఖిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆక్రమణ తొలగించవలసినదిగా, పందులు నిర్మూలన కోసం, రక్షణ కల్పించాల్సిందిగా కోరుచూ దరఖాస్తులు వచ్చినట్లు కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

ARBEP No30/2023

A.C.No.461/2016

Between:

Ms.Shriram Finance Ltd., (Formerly known as Shriram Transport Finance Company Ltd.) Rajahmundry Branch, Rep by it GPA Holder, SaiSubrahmanyam R/o.Rajahmundry ...Dhr

And

Biruduganti Uaday Kumar and others ...JDRs

1. Biruduganti Uaday Kumar, S/o. Narasimha Rao, Aged 48 years, Business, D.No.1-2-28R/32/R, Indira Park X Road, Hyderabad, Talanga State. ...1stJDr

పై నెంబరు E.P. లో 1వ JDr అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు Or 21, Rule 22 CPC ప్రకారం నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. **19-11-2024** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P. లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు E.P.ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పురంశెట్టి సత్యరమేష్
అడ్వకేటు,రాజమండ్రి

గ్రామపంచాయతీ కార్యాలయము, ఆదుర్రు

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు ప్రకటన

రి.క. నెం.2/2024 — తేది.18-11-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, ఆదుర్రు గ్రామపంచాయతి 2024-25 సంవత్సరమునకు ఈక్రింది షెడ్యూలు దాఖలా పనులకు సీల్డు టెండర్లు ఈక్రింది సంతకం చేసిన వారిచే ది. 22-11-2024వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2.00 గం॥లకు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం గం॥ 2.30 ని॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండర్లుకు డిపాజిట్ షెడ్యూల్‌లో చూపిన విధముగా రుసుము చెల్లించి దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	ఆదుర్రు గ్రామపంచాయతి ఆవరణలో ఆర్.సి.సి. కాంక్రీట్ బ్రిక్స్‌తో ఫ్లోరింగ్ నిర్మాణం చేయుట గురించి Bit: I అంచనా - 2 లక్షలు	10,000/-
1	ఆదుర్రు గ్రామపంచాయతి ఆవరణలో ఆర్.సి.సి. కాంక్రీట్ బ్రిక్స్‌తో ఫ్లోరింగ్ నిర్మాణం చేయుట గురించి Bit: II అంచనా - 2 లక్షలు	10,000/-

సదరు పనులకు సొమ్ము పంచాయతి నిధులను బట్టి ప్రయారిటీ పద్ధతిలో చెల్లించబడును.

సం/- **బళ్ళ శ్రీనివాసరావు**
సర్పంచ్, గ్రామపంచాయితీ, ఆదుర్రు
మామిడికుదురు మండలం

సం/- **బి.వి.వి.సత్యనారాయణ**
పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ
ఆదుర్రు, మామిడికుదురు మండలం

పాస్‌పోర్టు పోయినది

కాకినాడ జిల్లా, యు.కొత్తపల్లి మండలం, పాత ఇసుకపల్లి గ్రామం గ్రామ కాపురస్తుడైన దడాల నాగ వెంకట సత్యనారాయణ, తండ్రి దడాల బాలరాజు ది. 13-11-2024వ తేదీన పాస్‌పోర్ట్ నెం. **L9661351** రెన్యూవల్ నిమిత్తం పాత ఇసుకపల్లి నుండి యు.కొత్తపల్లి వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయింది. ఎవ్వరికైనా దొరికిన యెడల ఈ క్రింద అడ్రస్‌కు తెలియజేయగలరు.

నా అడ్రస్:
దడాల నాగ వెంకట సత్యనారాయణ
తండ్రి: బాలరాజు, పాత ఇసుకపల్లి గ్రామం
యు.కొత్తపల్లి మండలం, కాకినాడ జిల్లా.
సెల్ నెంబర్: 9573252903

ప్రకటన

కీ॥శే॥ శ్రీ బండారు నాగభూషణం (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, విలసవిల్లి గ్రామ కాపురస్తులు బండారు వెంకట దుర్గారావు, S/o. నాగభూషణం (లేటు) గారి కుమారుడు బండారు వెంకట దుర్గారావు గారు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా తండ్రి గారు **బండారు నాగభూషణం** విలసవిల్లి గ్రామంలో మా ఇంటి వద్ద 06-2-2009 సం॥రంలో మరణించారు. వీరి మరణం గ్రామపంచాయతీలో నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: బండారు వెంకట దుర్గారావు
S/o. నాగభూషణం, డోర్ నెం. 4-27
విలసవిల్లి గ్రామం, ఉప్పలగుప్తం మండలం
సెల్: 99514 14599

ప్రకటన



కీ॥శే॥ శ్రీమతి బండారు వీరవేణి (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, విలసవిల్లి గ్రామ కాపురస్తులు బండారు వెంకట దుర్గారావు, S/o. నాగభూషణం (లేటు) గారి కుమారుడు బండారు వెంకట దుర్గారావు గారు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా తల్లి గారు **బండారు వీరవేణి,** W/o. నాగభూషణం, విలసవిల్లి గ్రామంలో మా ఇంటి వద్ద 28-3-2009 సం॥రంలో మరణించారు. వీరి మరణం గ్రామ పంచాయతిలో నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: బండారు వెంకట దుర్గారావు
S/o. నాగభూషణం, డోర్ నెం. 4-27
విలసవిల్లి గ్రామం, ఉప్పలగుప్తం మండలం
సెల్: 99514 14599

బహిరంగ ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, మండపేట, డోరు నెం. 34-19-10/3 కాపురస్తులు పెంజర్ల నాగ వీరవెంకట సత్య సూర్య వినాయక వరప్రసాద్ గారి భార్య పెంజర్ల పద్మ నాగేశ్వరి అను నేను ప్రమాణముపై దాఖలు చేసుకున్న అఫిడవిట్ కమ్ ఇండెమినిటీ బాండు సంగతులు ఏమనగా,

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, మండపేట గ్రామం తాలూకు స్థిరాస్తికి సంబంధించిన క్రయ దస్తావేజుకు ద.నెం. 1876/2020 రుకు గల లింకు క్రియ దస్తావేజు నెం. 1406/2002 రు మిస్ అయినది. మల్లాడి ప్రభాకరరావు వగైరాల వల్ల క్రియం పొందినటు వంటి క్రియ దస్తావేజు అయి వున్నది. సదరు ద.నెం. 1876/2020రుకు లింకు దస్తావేజు అయి వున్నది. సదరు పైన వివరించబడిన లింకు క్రియ దస్తావేజును పోగొట్టుకున్న విషయమును గురించి పోలీసు వారికి కంప్లైంట్ చేయడం కూడా జరిగినది. కనుక సదరు పై విషయములు అన్నియూ యదార్థములు నియూ, సదరు విషయములు భవిష్యత్తులో అవాస్తవములని తెలియవచ్చిన యెడల మీరు నాపై జరిగించు చట్టపరమైన చర్యలకు మరియు ఐ.పి.సి. 199/200రు ప్రకారం నాపై మీరు తీసుకొని చర్యలకు నేను పూర్తి బాధ్యత వహించగలనని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

ఎస్.తాతారెడ్డి, అడ్వకేట్ / నోటరీ
రామచంద్రాపురం — రామచంద్రాపురం
18-11-2024 — సెల్: 9866960337

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకూ పోరాటం

ప్రజాశక్తి - ఆలమూరు

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకూ పోరాటం చేస్తామని సిపిఐ, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఆలమూరు గ్రామ సచివాలయంలో సోమవారం ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు అందజేసినట్లు బికెఎంయు జిల్లా కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా కన్వీనర్ శ్యామ్, ఎస్‌టియు మాజీ నాయకులు ఏసురాజు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం.184/2024

పార్టీలు:

బళ్ళ జగదీశ్వరరావు (రిప్రెజెంటెడ్ బై జనరల్ పవరాఫ్ అటార్నీ హోల్డరు, బండారు వెంకటేశ్వర రావు) ...వాది

మరియు

తమ్మన సూర్య వినోద్, ...ప్రతివాది

తమ్మన సూర్య వినోద్ (తండ్రి) వెంకటరామగుప్త హిందువు, వయస్సు 41 సం॥లు, డోరు నెం. 7-26, మురమండ, కడియం మండలం తూర్పుగోదావరి జిల్లా. ...ప్రతివాది

పై వాది మీరు వ్రాసిన తనఖా దస్తావేజును పురస్కరించుకొని ప్రిలిమినరీ డిక్రీ జారీ చేయమని దాఖలు చేసిన పై దావా మీ హాజరుకు గాను పై కోర్టులో ది.**11.12.2024**వ సం.రం. తేదీకు వాయిదా అయి వున్నది. కావున మీరు పై కోర్టు ఎదుట ది.**11.12.2024**వ సం.రం. తేదీ ఉదయం గం.**10-30** ని॥లకు గాని స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై దావానుమీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి(రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్.
డోరు నెం.86-11-11/1
వాడ్రేవునగర్, తిలక్ రోడ్డు, రాజమండ్రి

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

M.V.O.P. No. 690/2022

Between:

Nambathula Prabakaram ***...Petitioner/ Petitioner***

AND

Thirumalanadhuni Rajababu and Others ***...Respondents***

1. Thirumalanadhuni Rajababu, S/o. Kondalarao, Hindu, aged 38 years, Driver cum Owner of the Goods Auto, bearing No. AP 05 W 7088, R/o. D.No. 1-192, West Ganugudem, Korukonda, E.G.Dist., 533289. ***...1st Respondent***

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 02-12-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.సతీష్‌కుమార్
రాజమండ్రి — **జి.అంబికా ప్రసాద్**
09-11-24 — అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

M.V.O.P. No. 291/2023

Between:

Bogireddy Nageswara Rao ***...Petitioner/ Petitioner***

AND

Dola Dilli Naidu and Others ***...Respondents***

1: Dola Dilli Naidu, S/o. Dola Ramu, Hindu, aged 27 years, Driver of the crime vehicle Auto bearing No. AP 16 TL 1233, R/o. D.no. 18-171, Siddi Nagar, Sanath Nagar, Kanuru, Penamaluru, Krishna Dt., ***...1st Respondent***

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 28-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.సతీష్‌కుమార్
రాజమండ్రి — **జి.అంబికా ప్రసాద్**
05-11-24 — అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

M.V.O.P. No. 136/2023

Between:

Buddiga Janardhana ***...Petitioner/ Petitioner***

AND

Chippada Madhu Kumar,S/o. Suryanarayana and Others ***...Respondents***

R-2: Palli Nageswara Rao, S/o. Appa Rao, aged 55 years, Owner of the Eicher Van crime vehicle bearing No. AP 16 TS 7667, R/o. D.No. 3-223, Ganesh Nagar, Rajamahendravaram, E.G.Dt., RJCJ. ***...2nd Respondent***

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 02-12-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.సతీష్‌కుమార్
రాజమండ్రి — **జి.అంబికా ప్రసాద్**
09-11-24 — అడ్వకేట్స్, రాజమండ్రి